# యోగ జీవన తరంగిణి

March 2022 Issue



**Siddhayogi Sadguru Sri Sri Sri Dr. Swamy Antarmukhananda**

Sri Swamy Ramananda Siddhayoga Jnana Peetham

"నీ శ్వాస మార్చుకో నీ సమాజం మారుతుంది."

**Kamannavalasa, A.P. India**






శ్రీ స్వామి రామానంద సిద్ధయోగ జ్ఞాన పీఠం, కామన్నవలస, AP

పల్లవి...

ఓం నమో వేంకటేశాయ..ఓం నమో వేంకటేశాయ..............

వేంకటేశ..నమో వెంకటేశ

అనుపల్లవి...

పదము లల్లగ నేను అన్నమయ్యను కాను...

కీర్తనలు పాడగ త్యాగయ్య ను కాను.

ఓం కారమే నా పాట పల్లవి..,.,.................

నీ నామ స్మరణం నా పాట

వేంకటేశ..నమో వెంకటేశ...................

మధురం మధురం నీ నామ స్మరణం..

ఇంకా మధురం నీ రూప దర్శనం.

ఇంకా ఇంకా మధురం నీ పాద సేవనం.

మధు రాతి మధురం నీ కమల నయనం...

వేంకటేశ...నమో వేంకటేశ.

నీ శుభ నామం భవ భయ హరణం..

నీ కీర్తనమే శాంతికి నిలయం.

ఆ నిలయం లో నా విన్నపాలు వినగ

అలమేలు మంగతో దరిశన మియ్యవా

వేంకటేశ..నమో..వేంకటేశ.......

రచన.. కరుణశ్రీ..(కరుణ కుమార్)



ఓం శ్రీ గురుభ్యోనమః

నల్లనివాడు భక్తహృదయమ్ముల

నందున నుండువాడు శ్రీ

వల్లభు డైనవాడు సురవందితసుందర

రూపువాడు ఉత్

పుల్లక పుండరీకముల బోలిన కన్నుల వన్నె వాడు శో

భిల్లెడి నీలి కాంతి సిఖి పింఛ ధరుణ్డగు వాడు బ్రోవడే

మరియు

నుదుట కస్తూరి తిలకమ్ము నొప్పువాడు

కౌస్తుభమ్మును యురమునదాల్చువాడు

కరతలమ్మున వేణువు కంకణములు

కరములందున వెలుగొందు కాంతివాడు

గోప గోపిక సంగతి గూడువాడు

తనువుహరిచందనముపూతమనెడు

వాడు

కంఠముత్యాల సరములు గలుగు వాడు

నవ్యవనమాలికా గంధమలరువాడు

దేవకీవసుదేవుల దిక్కువాడు

నందగోపయశోద లానంది వాడు

కంసచానూర మర్ధన కర్త వాడు

యందుకులాంభుది చంద్రుడై యలరు వాడు

శిష్ట రక్షణ దక్షుడై చేరువాడు

పాండవుల పరదైవమై బరఁగు వాడు

పార్ధునకు యోగ విద్యను గరపు వాడు

పరమ యోగేశ్వరేశ్వరు డైన వాడు

సృష్టి స్థితి లయ విలాస ద్రుష్టి వాడు

కార్యకారణ హేతువు కర్తవాడు

ఇంద్రియాత్మక తను రథ స్థితుడు వాడు

దేహమొక దేవలమ్ముగా దీర్చు వాడు

జీవునాత్మగా పెనుపొంద జేయు వాడు

ముక్తి మార్గము నడిపించు యుక్తి వాడు

స్వల్ప మైనను భక్తిని దాల్చువాడు

పరామపావనమొనరించుపదమువాడు

శుభములకు నెల్ల నెలవైన చూపువాడు

కరుణకురిపించుజగములగురువువాడు

హృదయమందున నిత్యముమెదలు వాడు

భక్తజనులను విడువని శక్తి వాడు

పాడి పంటల కధిదైవ మైనవాడు

కరువు కాటక ములయందు కాచువాడు

దుష్ట చింతల బాపుi మానసము వాడు

ఆయురారోగ్య సంపద దాయి వాడు

రచన మోహన్ దాస్

ఓం శ్రీ గురుభ్యోనమః ఆత్మ నమస్కారం గురుదేవా

భజన చేయరా నరుడా భజన చేయరా

శ్వాస భజన చేయరా

శ్వాస పైకి క్రిందికి నడిపె భజన చేయరా

శ్వాస భజన చేయరా

సిద్ధ గురువులు చెప్పిన

శ్రీ గురూజీ చెప్పిన

ఈ శ్వాస భజన చేసి

నీ బ్రతుకు మర్చుకోరా

భజన

శ్వాసలోన ఉందిరా

పరమాత్ముని రూపము

శ్వాస పైకి తీసుకొన్న

భవభందాలు తొలగురా

భజన

శ్వాస భజన భక్తితో చేసినచో

కర్మలు నసించునురా

కర్మలు నశించినా

మరు జన్మ నీకు లేదురా

భజన

భగవంతుని చేరుటకు

శ్వాసశ్వాస ఒక మర్గమురా

నీ కర్మలన్నీ తొలగించి

కాపాడును ఈ భజన

భజన

శ్వాసలోని మాధుర్యము

భక్తులకు ఎరుకరా

ఎరుక కలిగిన నాడు

ఈ భవ బంధ విముక్తు దవుతావురా

భజన

శ్వాస భజన చేసి ప్రహ్లాదుడు

కైవల్యము నొందెరా

శ్వాస భజన చేసి నారదుడు

చిరంజీవి ఆయెరా

భజన

శ్వాస భజన చేసి బ్రహ్మంగారు

భగవంతుడు ఆయరా

శ్వాస భజన చేసి శిరిడి సాయి

భక్తులకు సాయిబాబా ఆయరా

భజన

శ్వాస అనే రెండుఅక్షరముల

మరుగు ఎరుగరా

శ్వాసలోని మర్మంబులు

తెలిసి నడవరా

భజన

శ్వాస భజన చేసి కాసినాయన

అవధూత ఆయరా

శ్వాస భజన చేసి కబీరుదాసు

పరమాత్ముని చూసెరా

భజన

అనుదినము ప్రతి క్షణము

ఈ భజన ఏ మారక చేసిన

విశ్వ చైతన్య మనె తెర

నీవే అవుతావు రా

భజన చేయరా నరుడా

భజన చేయరా శ్వాస భజన చేయరా

శ్వాస పైకి క్రిందికి నడిపె భజన చేయరా

శ్వాస భజన చేయరా

Ramprasad—Kadapa



ఓం శ్రీ గురుభ్యోనమః

అంతర్యామి అలసితి సొలసితి

ఇంతట నీ శరణిదే చొచ్చితిని

కోరిన కోర్కులు కొయనికట్లు

తీరవు నీవవి తెంచకా

భారపు పగ్గాలు పాపపుణ్యాలు

నేరుపునబోవు నీవు వద్దునక

అంతర్యామి అలసితి సోలసితి

మీరు అను గ్రహించకపోతే ఈ అజ్ఞానము తోలగదు

గురూజీ నాలోని చింతలు అన్నింటిని

ఏరి పారేసి నా మనస్సుని బుద్ధిని నా ప్రాణాన్ని

నా జీవితాన్ని మీకు అర్పిస్తున్నాను

మీ ద్వారా అంతర్ముఖమై

ఆ ఈశ్వరుని చేరుకుంటాను

మీ అనుగ్రహం నాకు కావాలి గురూజీ

ఫలితం ఏదైనా భగవత్ ప్రసాదంగా స్వీకరిస్తాను

హరిః ఓం శ్రీ గురుభ్యోనమః

Uma, Vizag



ఓం శ్రీ గురుభ్యోనమః

కాశీ కష్క్షేత్రము శరీరము.

కాశీ ప్రయాగ శ్రీశైలము కంచి శ్రీకాళహస్తి ఇవి యన్నియు శరీరము నందే

యున్నవి.గాని మరియే

దేశమునందును లేవని

యెరుగ వలయును.

ఇందుకు ప్రమాణము.

శ్లోకము– శ్రీశైలంతు శిరస్తానం– ముఖం కేదార

నామకం= వారణాసేతుభ్రూమధ్యం

కుచస్థానంతు కంచిస్యాత్

అయోధ్యా హ్రుదయం తథా దేవానాం పూరయోధ్యా

ఇడా భాగీరధీ గంగా పింగళా యమునానళనదీ

తమోర్మధ్య గతానాడీ సుషుమ్నాఖ్యా సరస్వతీ

ధ్యానహ్రుదే జ్ఞాన జలే రాగద్వేష మలాపహే

యస్నాతి మానసేతీర్థే సయాతిపరమాంగతిం

త్రిచతమవ్యాపనీ జ్ఞాన గంగా భక్తిశ్రద్ధా గయేయం

నిజగురు చరణ ద్యానయోః ప్రయాగః

వశ్యేశోయం తురీయం సకల మభిమతం వ్యాప్యతే చాంరాత్మన్



సుషుమ్నాయాః స్థితం

సర్వం దర్పణే వస్తుజాలవత్

తత్రస్థిత్వాతుజవోసాద్రుశ్యం సర్వం పంత్యజేత్

ప్రాసాదప్తో యాధాభూమ్నాం భూమ్యాంతు పరివేష్ఠితం

సర్వం సూక్ష్మ తయా పశ్యేత్ తద్వన్మధ్య గతో జనః.

శరీరమే కాశీ క్షేత్రము.

ఇట్టి శరీరము వలన జేయునట్టి బ్రహ్మజ్ఞానమే కాశీగంగ,

వీటికి కావలసినశ్రద్ధలు గయ,

గురువును నాశ్రయించి బ్రహ్మోపదేశమును బొందుట ప్రయాగ,

వశ్వేశ్వరుడు, ప్రత్యగాత్మ.

ఇవి యన్నియు మన శరీరములోనే యున్నవని పైశ్లోకము యొక్క అర్థము.

సేకరణ–– నారాయణదాసు

ఆమనగల్లు.తెలంగాణ.

ఓ గురివింద

లోకం తీరే తెలిసిందా?

పై పై ఎరుపే చూపంగ

వీపున నలుపే దాచంగ

నీలా ఉండే లోకం తీరే తెలిసిందా?

ఓ గురివింద

అంతం అంటూ ఉంటుందా

చేస్తుంటే పరనింద

నువు చేసిన గాయాలను మరకలు కడగంగ

సరిపోదు ఇల దిగిన ఏ గంగ

అంతం అంటూ ఉంటుందా చేస్తుంటే పరనింద.?

ఓ గురివింద

నీ తనువే అలసిందా

నిజానిజముల బరువులు మోయంగ

భయములతో బ్రతుకే సాగంగ

అందాల నీ తనువే అలసిందా?

ఓ గురివింద

నీ గురి గురుతుందా

రాగద్వేషముల కడలిలో మునగంగ

గెలుపోటములను అలలతో ఆడంగ

సంసార కడలి కల్లోలంలో నీ గురి గురుతుందా?

ఓ గురివింద

నీ మనసు ఈ సత్యం ఎరిగిందా

ఎరుపు నలుపుల ఆటల నటనలు దాటంగ

ప్రతి జీవి కనపడదా దైవంగా

నీ మనసు ఈ సత్యం ఎరిగిందా?

ఓ గురివింద

నీ ఉనికే కరిగిందా

అహమను మాయను వీడంగ

యోగంలో ఆత్మ జ్యోతియందు అచలంగా నిలువంగ

సత్యం ఎరిగిన నీ ఉనికే కరిగిందా?

కాలంలోనే కాలంతోనే కరిగిన నీ ఉనికే

శూన్యంగా మిగిలిందా?

లేక

పూర్ణంగా అయ్యిందా?

Chandana, Hyderabad



ఓంశ్రీగురుభ్యోన్నమః

ఆత్మస్వరూపులందరికీ ... ఆత్మనమస్కారములు ....

శ్రీశ్రీశ్రీ . గురుదేవులు నివాసమున్న కామన్నవలస కు తేది : 11 – 03 – 2022 న దర్శనం చేసుకుని సిద్ధయోగ దీక్ష వారి ఆశీర్వాదంతో నేరులో తీసుకున్నాను ... అచ్చట పరమగురుదేవులు శ్రీశ్రీశ్రీ . బ్రహ్మ ర్షి రామానందుల పరమహంస వారి సమాధిమందిరము వద్ద కూర్చొని సాధన చేయమని గురుదేవులు ఆదేశించారు .... అలానే ఉదయాత్పూర్వం ... తిరుపతి నుంచి 21 మంది విద్యార్థులు వెళ్ళాము ... అందరం కూర్చున్నాము ....ఆ సందర్భంలో ... శ్రీశ్రీశ్రీ . పరమగురుదేవులు రామానంధులు వారి దర్శనం జరిగింది .... వివరముగా తెలుపుకుంటున్నాను ....

కామన్నవలస లో .... శ్రీశ్రీశ్రీ .... బ్రహ్మర్షి పరమహంస రామనందులు పరమగురువుగారి సమాధిమందిరము లో నిన్నటిదినం ఉదయాత్పూర్వం అనగా 3గంటల నుంచి సుమారు 5 గంటల లోపు ఉండవచ్చునని తలుస్తాను .....యోగ సాధన చేసుకుంటున్న సమయంలో .... మంచి అధ్భుతమైన దర్శనం అందించారు పరమగురుదేవులు .....

శ్రీశ్రీశ్రీ . గురుదేవులుగారు , మాతాజీగారితో కలసి కొద్దిమంది దీక్ష తీసుకున్న సాధకులు అందరము కలసి పరమగురుదేవులు సమాధిసన్నిధిలో యోగం చేయుచున్నాము .....ఒక సందర్భంలో .... పరమగురుదేవులు శ్రీశ్రీశ్రీ. రామానంధులు పరమహంస గారు .... కూర్చొని ఉన్న పద్దతిలోనే సమాధి పైకి వచ్చి కూర్చున్నారు ... ఎలా దర్శనం జరిగినదంటే .... శివపరమాత్మకు కలిగియున్న జటాజూటం , మెడల నాగుపాము ,, కంఠంలో రుద్రాక్షలు ధరించి యున్నారు .... నా కనుచూపు యోగముద్రలో ఉన్నది .... ప్రాణవాయువు ఊర్ధంగా తీసుకుంటునప్పుడు .... గురుదేవులు మరియు మెడలో నాగుపాము నుచి శ్వాస బుసలరూపంలో నాచేవికి తాకుతున్నది .... నా శ్వాస ఊర్ధంగా వస్తుంటే ...పరమగురుదవుల వద్ద నుంచి అలానే వినిపిస్తోంది .... అలాగే 5,6 పర్యాయాలు జరిగి ఉండవచ్చును మేడం .... అలానే నా కంటిచూపు పరమగురుదేవులు దర్శనం పైనే ఉన్నది .... కూర్చొని ఉన్న పద్ధతిలోనే సమాధిలోకి వెళ్ళిపోయారు .... నేను యోగంలో నుంచి బయటకు రాలేదు .... తర్వాత కొద్దిసమయానికి గురుదేవులు నా వద్దకు వచ్చి నేను చేస్తున్న యోగ సాధనను వంగి గమనించి Good ... Very Good అని తెలిపి నా తలపై భాగమున చేయి ఉంచి పక్కకు వెళ్ళారు .... ఆతర్వాత నాశరీరమంతయునూ కరెంటు షాక్ లాగా కంపించినది .... అలానే 7– 20 ని ... ల వరకు సాధన చేసుకుని .... పరమగురుదేవులు కు , గురుదవులకు , మాతాజీగారికి ఆత్మనమస్కారములు తెలుపుకొని యోగసాధన నుంచి బయటకు వచ్చేసాను ....

9 గంటలకు అమ్మగారు , గురువుగారు పరమగురుదేవులు సమాధి వద్ద పూజ ప్రారంబించారు .... సాధకులందరిని సమాధిమందిరము చుట్టూ కూర్చోమన్నారు గురువుగారు ..... పూజానంతరం హారతితో పరమగురుదేవులు స్మరణ ప్రార్థన జరుగుతున్నది ...... తిరిగి మరలా సమాధిలోనే కూర్చొని దర్శనం అందించారు పరమగురుదేవులు రామానందపరమహంసగారు ...... నిజం తెలుపుతున్నాను నాకు నోట మాట రాలేదు .... ఒకలాంటి మత్తు లా అయిపోయింది నా కంటిచూపు ...

11 గంటలకు గురుదేవులు సత్సంగము హాలులో కి సాధకులందరినీ ఆహ్వానించి కూర్చోపెట్టుకున్నారు ..... ఆసమయంలో నేను అందరికన్నా వెనుకగా గురుదేవులు కంటిచూపుకు ఎదురుగా కూర్చొని సత్సంగ విషయములు శ్రద్దగా వింటున్నాను .... సత్సంగము మధ్యలో గురుదేవులు తారకనాథ్ నా దగ్గర వచ్చి కూర్చో అన్నారు ..... వెంటనే లేచి వెళ్ళి గురువుగారి కుడి పాధము వద్ద కూర్చొని గురువుగారు తెలుపుతున్న విశరములు వింటూ ఉన్నాను ..... నా ఎదురుగా పూజామందిరం కలదు .... అందులో బ్రహర్షి నిత్యానంద పరమహంస గారి నా చూపు దృష్టి పడినది ..... కొద్దిసేపు వారినే చూస్తూ ....తర్వాత చూపు దృష్టి మరలినది .....మందిరం బయట .... పరమగురుదేవులు దేహధారిగా ఉన్నప్పుడు సాధకులు కు దర్శనం ఇచ్చుటకు ఒక కుర్చి వాడుతుండేవారట .... ఆ కుర్చి పై పరమగురుదేవులు రామానంధులు పరమహంస గారిని కూర్చోపెట్టియున్నారు ఫోటో రూపకంగా ....అలా వారిని చూస్తే ....ఫోటో లో నుంచీ నవ్వుతూ కనిపించారు .... చాలా స్పష్టంగా కనిపించారు ..... చూస్తున్న సమయంలో గురుదేవులు నన్ను మాట్లాడించారు ..... హోమియోపతి , ఆయుర్వేదం , లా ఏమిటి అని ప్రశ్నించారు .... నానోట సమాధానం రాలేదు .... గొంతులో నుంచి మాట బయటకు రాలేదు .... ఆ తర్వాత గురుదేవుల వారే సిమిలియా , సిమిలిబస్ , క్యూరెంటరు , ఆయుర్వేదం లో వాత , పిత్త , కఫ పద్దతిలో ఉంటుంది అవును కదా అని విచారిస్తున్నారు .... గొంతులో నుంచి స్వరం సన్నగా వస్తున్నది అవును గురుదేవ అని తెలిపాను ..... సత్సంగము పూర్తి అయ్యే వరకు కూడా ప్రాణాయామము జరుగుతూనే ఉన్నది లోపల ...... పాదపూజ జరుగుతుంటే కూడా వారివురి పాధాలను దర్శించుచూ ఉంటినే కాని ..... అందరిలా త్వరపడి పాదాలచెంతకు పోలేకపోయాను ......ఆఖరిలో వెళ్ళి గురుదేవులు , అమ్మ పాధాలు పట్టుకుని కంట్లోనుంచి కారుతున్న నీటి చుక్కలు పాధాలపై పడిన తర్వాత అమ్మ , గురుదేవులు ఇరువురు అరచేతులు ....నా తలపై పెట్టి ఆశీర్వదించాక నాలోపల జరుగుతున్న ప్రాణాయామ పద్దతి తగ్గి నార్మల్ గా వచ్చాను ..... పాధాలను స్పర్శించి , నమస్కరించుకుని పూలు సమర్పించుని , సత్సంకల్పము , ప్రార్థన తో సాష్టాంగ నమస్కారం చేసుకుని.....ఢ్ప పక్కకు వచ్చేసాను ..... ఇలా ఆత్మానూభూతి , ఆత్మానందం , కలిగినది .....

అంతయునూ గురుదేవుల ఆశీర్వాద ప్రభావమే

టి . తారకనాథ్ , తిరుపతి



ఓం శ్రీ గురుభ్యోనమః (అన్నమాచార్య కీర్తన రాగం [illegible])

యోగం ఇచట చేకొనిన శ్రీ గురుదేవుని కొనియాడుడి
శ్రీ శంకర గోవిందా శివానంద గోవిందా
రామానంద గోవిందా అంతర్ముఖానంద గోవిందా

అంతర్ముఖుడై చైతన్యముగా
కామన వలసిన అడుగిడిన
మా గురుదేవులు రామానందుల
ఇల నామమునే భజియించుడి (యోగం)

కడగి సకల గురుదేవులింకెవ్వరు
అంతయు అంతర్ముఖ మయము
బ్రహ్మ జ్ఞానము బోధించెగతి
పాదకుసుమాలనే పూజించుడి (యోగం)

కడకు సకల శిష్యులవారలు
పాపములన్ని బాపెరట
ఆత్మ జ్ఞానము వివరించెగతి
ఇల గురుదేవులనే సేవించుడి (యోగం)

ఈ పాట గురుదేవులు అంతర్ముఖానందుల వారి
పాదపద్మములకు అంకితం.

Kusuma, Tirupati

సర్వం ప్రాణమయం జగత్
శ్రీమంతమై లోక కల్యాణమై
లోకమై లోపలన్ పైన భాసించు
ధీశక్తియై వాయువై తేజమై
అంతటన్ వ్యాప్తి నాకాశమై
జీవమై జీవ రూపాత్మవై ఆత్మవై
ద్వైత మధ్యాత్మ రూపంబవై
భక్తివై శక్తివై యుక్తివై
పైప్రపంచంబవై యోగమై
యోగికాధారమై శ్వాసయై
జాగృ దావస్థలో విశ్వుడై
స్వప్నమున్ తై జశాత్ముండవై
కారణంబందు ప్రా జ్ఞు న్ డవై
మూడు స్థానంబులం దివ్య
సంచారివై మానసంబుధ్యహంకార
మూలంబవై త్రయ్ గుణావృత్త
వేగంబవై యోగి హృధ్యాన
గమ్యంబవై హృద్గుహావాస
తేజంబవై బ్రహ్మవై విష్ణువై శాంతి
శంభుండవై లో తురీయస్థ
తేజంబవై జీవుడై బుద్ధియై
మానసంబైన చిత్తంబహంకార
రూపంబవై పంచప్రాణంబులై
యుండు దేవా జగన్నాధ సర్వేశ
లోకేశ సర్వాత్మ విశ్వాత్మ శక్తీ
నమస్తే నమస్తే నమస్తే నమః

M Mohandas

ఓం శ్రీ గురుభ్యోనమః నమః

2021 march శివరాత్రి కి ఒకరోజు ముందుగా నాకు మన ఈశ్వర స్వరూపులు ఇన శ్రీ శ్రీ శ్రీ సమర్థ సిద్ధ సద్గురు దేవులు అంతర్ముఖనంద స్వామి వారి ద్వారా నేను బ్రహ్మోపదేశం పొందాను. నా జన్మ దన్యమైంది. నా సంవత్సర కాల సాధన అనుభవములు కొత్తగా చేరిన వారికి ఉపయగో పడతాయని గురుదేవుల ని ప్రార్థిస్తూ ఇక్కడ తెలియ జేస్తుతున్నాను. ఓం శ్రీ గురుభ్యోనమః జై జై గురుదేవా. కనులు ఎదురుగా ఉన్నా కానీ కనిపెట్టలేనది.

నిరంతరం మనలోనే మనతోనే ఉన్నా మనసు పెట్టలేనిది. స్పర్శ తగులుతూ ఉన్నా తాకలేనిది. ఎంత నిర్లక్ష్యము గా ఉన్నా మనలని అత్యంత ప్రేమతో అంటిపెట్టుకొని ఉండేది. ఎన్ని సంవత్సరాలు గడిచినా ఎన్ని కాలాలు మారినా, జననము నుండి మరణము దాకా దానికదే నిత్య నూతన మైనధి.

వెతుకుతుంది వెతుకుతుంది చివరి దాకా నా గమనము ఏమిటి అని, ముక్తి మార్గము తెలియక రెపరెప లాడుతుంది పైకి కిందకీ మరో మార్గము తెలియక. భ్రమ పడుతుంది వాయు సంచారమే తానని, బ్రమ పడుతుంది దేహ చింతన తాననే, భ్రమ పడుతుంది మనసు తాననీ,.మరిచింది మరచింది తాను అనంత నిత్య శుద్ధ చైతన్య దైవప్రవాహిని అని. గుర్తుకు రాదాయే గుర్తుకు రాదాయే, గురి చూపి, తట్టి దారి చూపువారు లేరాయే ఆనాడు.

తలచితిని తలచితిని, బ్రహ్మంగారి కాలంలో నైనా పుట్టకపోతినే అని. ఆనాడు బ్రహ్మం గారు , శిలను ప్రతిమను చేసి, చీకటిలో పెట్టి, మొక్కవలదు ఇక మూడు లారా, ఉల్లమందు గురుడు ఉండు మూలంబు తెలియును సుతులార అని చెప్పారు. (వేమన శతకము) నేడు మన శ్రీ గురుదేవులు, ఆ మూల సూత్రాన్ని అత్యద్భుతమైన రీతిలో " ఆ మూల పురుషుడు నీవు రా , వాయు వనే విల్లు చేపట్టి , చూపు అనే బాణము పైకి గురి పెట్టి, నిత్య తేజో స్వయం ప్రకాశ అరుణ కాంతి ఆత్మ జ్యోతి ఇన ఈశ్వరత్వము సిద్దింప చేసే సిద్ధ యోగము చేయించు చున్నారు. జై గురుదేవా.

చింతించితిని మదిలోన చింతించితినీ, షిరిడీ సాయి బాబా గారి కాలంలో నైనా నేను జన్మ ఎత్తకపోతినే అని. సాయి బాబా వారు అంటుండే వారు, సబ్కా మాలిక్ ఏక్ హై, అంటే అందరి దేవుడు ఒక్కడే అని. ఆనాడు సాయినాదులు వారు, దేవుడు ఒక్కడే అన్నారు. నేడు మన శ్రీ గురుదేవులు దైవము ఒక్కటే అది నీవే అయి ఉన్నావు అని జీవన్ముక్తి మార్గము చెప్పుచున్నారు. కాలాలు మారినా రూపాలు మారినా గురువుల తత్వము వారి అద్వైత బోధ ఒక్కటే.

ఇంకా బాబా వారు 12 సంవత్సరాలు ఈ గుహలో కటోర తప్పస్సు చేసి వెలిగించుకున్న జ్ఞాన జ్యోతులు ఇవి . వీటిని కదిలించకండి, ఇది నా గురు స్థానము అని చెప్పేవారు. అలాగే వారి గురుదేవులు, శిష్యులలో వొకరు బాబా వారి మీద ఇటుక విసిరితే అది వారి గురుదేవులకు తగిలింది, కాదు కాదు బాబా వారి గురుదేవుల రక్షించారు అలాగ. అలాగే బాబా వారు కూడా ఆ ఇటుకను వారి సమాధి పర్యంతం చివరి దాకా కాపాడు కున్నారు.

ఆహా ఏమిటి ఈ గురువుల కృప, ఎవరు అసలు ఈ గురువులు, మనము రోజు పూజించే దేవుళ్ళు కన్న అంత గొప్ప వారా, సాయి బాబా వారే అంత ప్రఖ్యాతి చెందారంటే వారి గురుదేవులు ఇంకెంత శక్తి సంపన్నులు అయి ఉంటారు అని అనుకుంటూ నిద్రపోయాను నేను. ఆయన ఎలా ఉంటారు వారి స్వరూపము ఎలా ఉంటుంది, అసలు గురువంటే ఎవరు అని తల్చుకుంటూ ఆలోచనలో తదేకమై, నిద్రలోకి జారీ పోయాను రాత్రి. ఇది నా అనుభవము 2000 సంవత్సరములో.

మరి బాబా వారి అనుగ్రహమో వారి గురుదేవుల చమత్కార మో , నేను నిద్ర పోయాను కానీ, నిద్రలోకి జారీ గంట అయింది అని తెలిసింది, నా శరీరము తేలికగా ఐపోతుంది, ఎలా అంటే కాళ్ళ నుండి తల వరకు నెమ్మదిగా చైతన్యము అంటే స్పర్శ మొత్తము పోతుంది , చాలా తేలికగా ఐపోయింది అసలు నాకు శరీరము లేనట్టుగా అనిపించింది, తరువాత చెవులు శబ్దాన్ని కొల్పయాయి, తరువాత తల కొద్దిగా భారము గా అనిపించింది తరువాత అది కూడా తేలిక ఐపోయింది, అప్పుడు నాకు శ్వాస కూడా లేనట్టనిపించింది, గుండె ఇంచు మించు కొట్టుకొనట్టే లాగ ఉంది, కానీ ఎక్కడో ఒక కొన ఊపిరి లా ఉన్నానని అనిపించింది, అప్పుడు నా కళ్ళు తెరిచి నట్టుగా నాకనిపించింది, వాస్తవానికి నేను కళ్ళు మూసుకొని ఉన్నాను,. కానీ తెరిచాను, ఆ తిక మక పరిస్థితి నాకు అర్ధం కాలేదు. నేను కళ్ళు తెరిచానా మూసానా నాకు అర్ధం కాలేదు, కానీ మూసుకొని ఉన్నాయి అనుకున్న కళ్ళు తెరిచి చూస్తునాను, నాకు అంత చీకటి గా ఉంది , చిట్ట చీకటి మద్యలో పరమ నిశబ్దములో (అంత నిశబ్దం నేనిప్పటిదాక చూడలేదు), ఒక నక్షత్ర కాంతి మిణుకు మిణుకు మంటు నాకు చాలా దూరములో ఉన్నట్టు నాకు స్పష్టము గా స్థిరముగా కనపడుతుంది, నేను ఆ నక్షత్రాన్ని అలాగే చూస్తున్నాను, అప్పుడు ఒక సందేశము నాకు ఎవరో శబ్దము లేని గొంతు తో నాకు స్పష్టము గా , నీవు చూసే ఈ జ్యోతి మాత్రమే నిజము, ఇది తప్ప ఇంక ఏమి లేదు. అలా చాలా సార్లు నాకు అనుభూతి అయ్యేది నేను నా శరీరం వొదిలి వొస్తునటుగా గాలిలో ఎగురుతున్నట్టుగా, ఏమేమో అందమైన వన్ని చిత్ర బ్రాంతులు కనపడేవి,

అలా నా అన్వేషణ కు ఫలితం గా నేడు సాక్షాత్తు ఆ ఈశ్వర స్వరూపమే కైలాసము దిగివచ్చి దైవాన్ని మరియు మన నిజ రూపం అయిన ఆత్మ స్వరూపాన్ని తెలియ జేయుటకు సిద్ధ గురుదేవులు శ్రీ శ్రీ శ్రీ సిద్ధ సద్గురు ఈశ్వర స్వరూప అంతర్ముఖనంద స్వామి వ్వారి ద్వారా నాకు బ్రహ్మోపదేశం అయినది.

నా సంవత్సర కాలం అనుభవాలు.

1) కొరోనా కారణం గా అందరికీ జూమ్ ఆప్ లో బ్రహ్మోపదేశం శ్రీ గురూజీ ఇస్తున్నారు.

2) నా వంతు శివరాత్రి కి ఒక రోజు ముందు, నాకు దీక్ష ఇవ్వడం జరిగింది ( నేను నిజం గా ఎంతో ఎంతో అదృష్టవంతుడు నీ). గురుగారు నాకు బ్రహ్మోపదేశం చేస్తునప్పుడు, నా తల భాగం వెనుక చిన్నగా అదిరింది, వైబ్రేషన్ అయింది. ( ఎక్కడి కామనవలస ఏక్కడ హైదరాబాదు సుమారు 700 కిలోమీటర్లు దూరం, ఇక వారి శక్తి ని మనం అర్దం చేసుకోవచ్చు.)

3) శివరాత్రి రోజున పగలు నేను స్నానము చేసి పూజగదిలో కూర్చొని ఉండగా అరమెలకువగా మైకము గా అయింది. అప్పుడు నా బ్రు మద్యములో బొట్టు పెట్టుకునే స్థానము లో దీపము జ్యోతులు వరుసగా ఒకే చోట వెలుగు తున్నట్టు గా స్పష్టము గా చూసాను. అద్భుత మైన ఆనందము కలిగింది ఆ కాసేపు.

4) నేను సాధన చేయడము మొదలు పెట్టాను. నా మొదటి రోజు సాధన చాలా బాగా జరిగింది.

5) రెండవ రోజు నా ఛాతీ భాగము బుజాలు కడుపు భాగము కండరాలు నొప్పిగా అనిపించాయి.

6) మూడవ రోజు నా కళ్ళు నొప్పి పెట్టాయి, ఇంకా ఎరుపు గా మారాయి కల్లంబడి నీళ్లు  కారయి, అలా వారం రోజులు నొప్పి ఇంకా నీళ్లు కారడం జరిగింది.

7) తరువాత ఒక రోజు శ్వాసని లాగినప్పుడు గుండె నొప్పి మద్యలో సూది గుచినట్టుగా వొచ్చింది బయమేసి ఆపేసాను. కానీ కొంచేసేపాగి ఏదైతే అది అయింది ఎంతో కాలానికి నాకు ఇలాంటి విద్య దొరికింది ఒక అరగంట ఐనా నిదానం గా చేద్దాము అని నా గురుదేవుల మీద భారము వేసి గంట చేయగలిగాను.

8) ఇంకా దైరము వొచ్చింది , సాధన లో ఏదో గమ్మత్తు ఉంది అనిపించింది, చేస్తునప్పుడు ఏదో తెలియని ఆనందము కలుగుతుంది.  అలా ఒక నెల బాగా చేస్తూ వోచాను. కానీ అప్పుడప్పుడు ఎందుకో పని వొత్తిడి వల్ల ఇంకా ఏదో భాద వల్ల చేయలేక పోయాను. కానీ విచిత్రం ఏమిటంటే నేను సాధన చేసే స్థలము చూడగానే ఏదో తెలియని ప్రశాంతత కూర్చొని చేద్దాము పద అని నన్ను పిలుస్తున్నట్టు గా అనిపించేది. ఒకరకమైన ఏదో లోకము ఉంది ఆ సాధన లో అనిపించేది.

9) నాకు చిన్నప్పటి నుండి పూజలు పురస్కారాలు అంటే పెద్దగా నచ్చేది కాదు ఎందుకంటే, దేవుడు ఏక్కడ ఉన్నాడో తెలియకుండా నైవేద్యాలు పెట్టడం అవి మళ్లీ మనమే తినడం, పిలిచినా పలకని రాళ్ళ విగ్రహాలు ఇత్తడి వెండి విగ్రహాలు ను అలా ఎందుకు పూజ చేయాలో కూడా అర్ధమయ్యేది కాదు, గుడికి వెళ్లి నప్పుడల్లా అందరూ ఏమి చేస్తే నేను అలాగే చేస్తున్నాను. సరే అందరూ ఇలాగే చేస్తున్నారు కదా ఇలాగే చేయాలి కాబోలు అనుకోని చేసేవాడిని.
కానీ అలా వెళ్లిన ఒక్క రోజు మాత్రం ఏదో ప్రశాంతం అనిపించేది. సాధన లో మాత్రం ప్రతి రోజు ఏదో తెలియని ఫీలింగ్ గా ఉండేది.
ఈ విషయములో ముసల్మనులు చెప్పే అల్లాహ్ కనపడదు, ఆయన కు పుట్టుక, చావు, రూపము, లేదు, సమస్తము ఆయనే సృష్టించాడు, ఆయన సృష్టించిన రాళ్ళు రప్పలకి మీరు మొక్కకండి, అల్లాహ్ ఒక్కడే ఆయనకే మీరు మొక్కండి, అని చెపుతుంటే చాలా కరెక్ట్ అనిపించింది కూడా, కానీ ఆ రూపం లేనీ వాడిని ఎలా పిలవాలి ఎలా మొక్కలి అర్ధమయ్యేది కాదు. సరే అని ఇంకా వేతకడము చేశాను, అలా ఒక రోజు టేప్ రికార్డర్ లో భగవద్ గీతను గంటసాలగారు పాడుతుంటే చాలా అద్భుతం గా అనిపించింది, నేను కన్ఫర్మ్  చేసుకున్న భగవంతుడు ఎలా ఉంటాడు ఆయన నిజ రూపాన్ని కొలవడం ఎలా అని కొన్ని ప్రశ్నలకు సమాధానం దొరికింది, అలా ధ్యానము మాత్రం వల్లనే దైవాన్ని చూడగలము అని అర్థమైంది. కానీ ధ్యానం చేసినప్పుడల్లా నిద్ర వచ్చేది. కానీ ఒక రోజు తెల్లవారు జామున నాకు తెలియకుండా వజ్రాసనంలో కూర్చుని ధ్యానము చేశాను , కాసేపటికి ఓంకారము వినపడింది, మెల్లగా చాలా నిశబ్దంగా , తరువాత నేను ఎరుక లో లేను, తరువాత నేను ఉన్నాన లేన అని కూడా నాకు తెలియదు గంట తరువాత మెల్లగా కళ్ళు తెరిచాను. ఆహా ఇదే కదా ధ్యానము బాగుంది అనుకున్నాను, మళ్లీ రోజు ఇలాగే చేద్దామనుకున్న కానీ మళ్లీ ఎప్పటికీ అలాంటి అనుభూతి రాలేదు. తరువాత ధ్యానం చేయడం మానేశాను. ఇది సాధన లో రాక ముందు కలిగిన అనుభూతి.

10) 3 వ నెల సాధన లో కొద్దిగా బద్దకించాను, అందరూ నాకు వైబ్రేషన్స్ వచ్చేస్తున్నాయి చుక్కలు కనిపిస్తున్నాయి అని చెపుతుంటే నాకు ఏ అనుభూతి కలగడం లేదని,  రోజు ఇలా పీలుస్తూ వొదలడమే కదా నాకు ఏం వస్తుంది అని కొంచెం.నిర్లక్ష్యం చేశాను.

11) ఆ తరువాత మన గురుదేవులు వారు నా మనోవేదన గుర్తించారా అన్నట్టు, సాధన ఒక రోజు బాగా కుదిరింది, అలా గంటన్నర సేపు చేశాక, విశ్రాంతి గా సిద్ధాసనము లోనే కూర్చున్నాను. నాకు శ్వాస మెల్లగా అంతరముఖం గా నడుస్తుంది, చాలా రిలాక్స్ ఐపోయాను నా శ్వాస లో పీల్చేటప్పుడు వోదిలేటప్పుడు, శ్వాస సూదిలాగ, హిస్సింగ్ నోయిజ్, వస్తుంది, నెమ్మదిగా అది దీర్ఘమైంది, ఆ హిసింగ్ నొయిజ్ అలాగే కంటిన్యూ అవుతూ ఓ ఊ మ్ అని మారింది, అలా కంటిన్యూ గా ఓం కారం వినపడుతోంది నేను అది నా లోపల చెవులతో విన్నాను స్పష్టంగా అబ్బ ఎంత బాగుందో అది, ఆగడమే లేదు. సరిగా శరీరము తేలిక ఇపోతునప్పుడు ఉల్లికి పడిపోయాను. ఆ అనుభూతి మిస్స్ ఐపోయింది. అప్పుడు అర్థమయ్యింది అనుభూతి వచ్చేటపుడు నిదానం గా ఉండాలి , అలా కాకుండా ఆత్రుత కానీ తొందర కానీ పడితే తుస్ మంటాయి అని. ఈ అనుభూతి ని గ్రూప్ లో షేర్ చేసుకున్నాను, దానికి గురు గారు కరెక్ట్ అని కన్ఫర్మేషన్ ఇచ్చారు. నేను చాలా ఆనంద పడ్డాను.

12) సాధన లో ముందు గా యెడమ వైపు చెమట ప్రారంభమౌతుంది తరువాత అది కుడి వైపు కి మారుతుంది తరువాత ఛాతీ మధ్యగా పడుతుంది అలాగే తల వెనుకభాగం కూడా చెమట పడుతుంది. ఇది మన శ్వాస సాధన నడిచే మార్గము మీద ఆధారపడి ఉంటుంది. యెడమ ముక్కులో శ్వాస నడుస్తూ సాధన అంతర్గతంగా చేస్తుంటే చెమట యెడమ వైపు గా మొదలౌతుంది. అలాగే కుడి వైపు, అలాగే మధ్యలో అంటే రెండు నాసికలు ఓపెన్ ఐతే మధ్యలో చెమటలు పడతాయి, తరువాత వొళ్ళంతా చెమట పడుతుంది. ఒక రకమైన ఆవిరి అది మామూలు చెమట కాదు. మరి ఇది నా వరకు ఇలా అనుభవము అయింది.

13) నాకు చాలా మందికి వచ్చినట్టుగా చెప్పినట్టుగా ఒక్క సారి కూడా ఖఫం రానే లేదు. సాధన సరిగ్గా చేయడం లేదేమో అని తెగ ఫీలిపోయాను. గురుగారిని ఒక సారి భక్తులతో ముఖ ముఖి అనే జూమ్ వీడియో లో నాకు ఖఫం రావడం లేదు అని అడిగాను, దానికి గురుగారూ అందరికీ అది రావాలని ఏమి లేదు కొందరికి వస్తుంది మరి కొందరికి రాదు ఆన్నారు, నేను సాటిస్పీ అయ్యాను.

14) నేను 5 నెల నుండి, సహజ శ్వాసను మర్చిపోయాను, అంటే నిద్ర లేచిన తరువాత నుండి మళ్లీ రాతిరి సాధనలో కూర్చునే దాకా సహజ శ్వాస లేదు చాలా ద్ధీర్గంగ అంతర్ శ్వాస నడిచేది. నేను మర్చిపోయిన దానికదే లోపలకి పోయేది శ్వాస. నా అంతర్ శ్వాస నిమిషానికి 2 లేదా మూడు నడిచేది. పనిచేస్తున్న, నడుస్తున్న, అలా నడుస్తూనే ఉండేది. పాము బుస లాగ ఉంటుంది అది లోలోపలే. దీర్ఘం గా నడిచేది. ఇలా అంతర్గతంగా శ్వాస నడిచేటప్పుడు నేను నా చేతిని ముక్కు దగ్గర పెట్టుకొని చూసాను , నేను శ్వాస అంటే బయట గాలి లోపలికి చాలా తక్కువ గా వెళ్ళేది, అలాగే వొదిలేటప్పుడు అసలు చేతికి శ్వాస స్పర్శ లేదు. ఎక్కడో కొద్దిగా చాలా కొద్దిగా మరీ చేయిని దెగ్గరగా పెడితే తెలిసేది శ్వాస స్పర్శ. మరి నేను పీల్చేది ఏమిటి నాకు అర్ధము కాలేదు. అంటే నాలోపల ఇంకో వాయువు ఉందా అనిపించేది.

15) అలా 8, 9, 10, months, ఐపోయాయి, సాధన చేసే వారు తలగడ పెట్టుకోవద్దు.

16) సాధన లో కూర్చోగానే 4, 5 hours చేసేద్దాం అనుకునే వాడిని, కానీ ఆరోజు 1 అండ్ హాఫ్ హౌర్ చేయగానే కాళ్ళు నొప్పులు నడుము నొప్పులు విపరీతము గా వోచేవి. ఇంక చేసేది లేక విరమించుకుని వాడిని.

17) ఒక్కోసారి 3 hours తెలియకుండా చేయగలిగే వాడిని. అప్పుడు అర్థమైంది, సాధనలో అన్నింటి కన్నా ముఖ్యము ఆసనము సరిగ్గా ఉండాలి అని, పూజ్య గురుదేవులు ఆసనము కింద దిండు వేసుకోమని చెప్పారు, ఇంకా అప్పటి నుండి నొప్పులు చాలా వరకు తగ్గాయి, నడుము మీద ప్రెషర్ లేదు, అది ఆశ్చర్యముగా నిటారుగా వుండేది, నాకు మటుకు 5 అంగుళాలు దిండు చాలా కంఫర్ట్ గా ఉంది సాధనకు.

18) కొన్ని అద్భుతమైన అనుభవాలు వచ్చాయి అవి చెప్పకూడదు కనుక చెప్పడము లేదు.

19) సాధన ఎన్ని గంటలు చేస్తున్నామని ముఖ్యము కానే కాదు, చేసిన గంట, లేదా 2 గంటలు అద్భుతంగా పెర్ఫెక్ట్ గా చేయగలగాలి అని అర్థమైంది. ఆ అనుభవాలు తో.

20) నాకు కలిగిన ఇంకో అనుభవము తో నిజమైన భక్తి అంటే ఏమిటో అది గురుదేవుల అనుగ్రహముతో అర్థమైనది. దైవ చింతన గురువుల యందు నిజ భక్తి లేనప్పుడు మనం చేసే సాధన యాంత్రికంగా సంవత్సరాల తరబడి చేసినా అది వృదానే అనిపించింది. నిజ భక్తి లేకుండా సాధన లో అంగుళం కూడా పురోభి వృది ఉండదు అని నా అనుభవము తెలిపింది.

21) గురువుల శక్తి ఎంతటి ది అంటే కేవలం వారి దృష్టి మాత్రము చేత శిష్య పరమాణువు మీద ప్రసరింప చేసి శిష్యునికి కుండలినీ జాగరణ చేసి దైవ స్వరూపాన్ని దర్శింప చేయగల సర్వ సమర్ధులై ఉంటారు, వారికి అన్ని అణువణువునా తెలుసు, కానీ ఏమీ ఎరుగని వారిలా కనిపిస్తారు. మన శ్రీ శ్రీ శ్రీ అంతర్ముఖ అనంద స్వామి దివ్య గురు పరమాత్ముల వారుకూడా సాక్షాత్తు ఈశ్వర స్వరూపులు. అందులో సందేహమే లేదు.

22) సాధన ఒక్క రోజు కూడా మాన కూడదు, ఎందుకంటే అది ఇప్పుడు సాధకులకు చంటి బిడ్డ లాంటిది, ఆ బిడ్డకు ఆహారము ఇవ్వకపోతే అది నీరసించి బలహీనం ఔతుంది, కనుక ప్రతి రోజూ 2 గంటలు కనీస సాధన కు కేటాయించాలి అనుకున్నాను.

23) అసలు నిజం చెప్పాలంటే చేస్తున్న అన్ని పనులు ఆపేసి సాధన మాత్రమే చేయాలి, అటువంటి విద్య దొరికింది నాకు. అంతటి విలువైనది ఈ సాధన. ఈ సాధన విలువ నోటితో చెప్పలేనిది, వెలకట్టలేనిది, ఇది భగవంతుని కి మన మీద కలిగిన దయ, అపారమైన కరుణా కటాక్షములు అంతే.

చేసిన వారికి చేసినంత, అందుకున్నవారికి అందుకున్నంత, ఏమిచ్చినా ఋణము తీర్చలేనిది, కేవలము మనము గురు దక్షిణగా సమర్పించుకునే ది ఏమంటే అది మన నిజ భక్తి సాధన మాత్రమే. వారు మనల్ని ఏ విధముగా గా మలుచుకుంటారో, మనల్ని ఎలా మార్చుకుంటారు, మనం సదా అంకితమై మనము వారికి సదా గురు సేవా తత్పరులై ఉండటమే అనిపించింది.

24) సాధన లో కూర్చోగానే నేను ఈరోజు సాధన బాగా చేయాలి ఇన్ని గంటలు కూర్చోవాలి అనే భావన తో చేసే సాధన కన్నా, సాధనకు కూర్చున్న తరువాత నేను నా సాధనను నా గురుదేవులకు అంకితం, నేను అనే వాడిని లేను, నా చేత సాధన వారే చేయిస్తారు అనుకునే సాధన లో నేను ఎక్కువ ఫలితాన్నీ చూసాను ఇది నిజం. ఇలా అనుకున్న భావన తో చేసే సాధన లో నేను ఇంకా లెద్దాము అన్నా కూడా నన్ను ఏదో శక్తి పట్టుకొని ఉంది అనే భావన కలిగేది సాధన దానికదే జరుగుతుండేది.

25) బాగా రాత్రి ఇపోవడం వలన కొన్ని ఇంపార్టెంట్ పాయింట్స్ మిస్స్ అయాను, సందేహము వలదు సందేహము వలదు, నేను చేస్తున్న సాధన నిజమైనదా అని. బ్రంహోపదేసం అవక ముందు నా భౌతిక జీవన విధానము ఆర్ధిక పరిస్థితి వేరే లా ఉంది. అయిన తరువాత రెండు కూడా చిత్రంగా మారుపు చెందాయి.

అయితే నాలాగే చాలా మంది సాధన క్రొత్త లో కూర్చోగానే ఏదో కనపడాలి దేవుడు కనపడాలి, జ్యోతి కనిపించే యాలి అని ఉబలాటం అరాటము అసలు వొద్దు. ఇది బ్రహ్మ విద్య సమయము పడుతుంది, సాధన వొదలవద్దు, దీనికి ఎంతో ఉంది. జన్మ పండాలి, ఎన్నో జన్మలు తరువాత కానీ ఇందులో మనసు గురి తగలదు, గురి తగిలినా సరైన గురువు దొరకడమే నిజమైన పరీక్ష, దొరికాక ఇంకా ఆలోచన తో పని లేదు, ట్రైన్ ఎక్కగానే గమ్యము చేరినట్టు అంతా ఆటోమాటిక్ గా ఐపోతుంది. కేవలము ఒక లాయర్ కానీ ఒక కంప్యూటర్ ఐటీ కానీ ఒక పేరు పొందిన డాక్టర్ అవాలన్న 5, 6 యేళ్లు కష్టపడితే నే అవుతాము, అలాంటిది బ్రహ్మ విద్య ఇది ఒక్కోరోజు లోనో సంవత్సరములో నో అవ్వాలంటే అది కచ్చితంగా పెద్ద భ్రమయే ఔతుంది,. టాటా, బిర్లా, అంబానీ, బిల్ గేట్స్ ఇంకా భూమి లో ఎవరైనా ఎంత దనవంతులు ఇన సరే వారంతా ఈ విద్య దొరికిన వారి ముందు కేవలము అణువు తో సమానమే ఎందుకంటే మనమే అదృష్టవంతులం వారందరికంటే.

26) భగవంతునికి పూజ చేసే విధానం అంటే అది ఈ విద్యనే, నేను నందుకు పుట్టానో తెలియాలంటే ఈ విద్యనే, మనం పుట్టక ముందు ఎవరమో తెలియదు, పోయాక మన ప్రాణ గతి ఏమిపోతుంది కూడా మనకు తెలియదు, అలాంటిది, సాధన ద్వారా న ప్రాణాన్ని నేను యోగాగ్నిలో రూపములో పైకి వొస్తునప్పుడు కలిగే ఆనందము అనుభూతి చెమట రూపములో పైకి వస్తున్నప్పుడు నా ప్రాణాన్ని నేను పరోక్షం గా చూస్తూ పొందే ఆనందము ఎన్ని కోట్లు ఉన్న దొరకదు కాక దొరకదు, ఎందుకంటే బ్రతికుండగానే నేను నా ప్రాణాన్ని నేను చూస్తున్నాను, కాదు దాని ఉనికి అనుభవావిస్తున్నను. ఇది చాలు నాకు ...

27) మైకేల్ జాక్సన్ అంతటి ధనవంతుడు గొప్ప డాన్సర్ వారు, పాపము ఆయన ప్రతి విషయమూ చూసుకోడానికి, 16 మంది అనుచరులు ఉండే వారంట, అంటే ఆయనకు ఏమి కావాలో ఏమి తినాలో ఏదైనా జబ్బు చేస్తే వైద్య పరివెక్షన కోసం అలా అన్ని రకాలుగా 16 మంది నిత్యం ఆయన తో నే ఉంటు చూసుకునే వారంటా, కానీ ఆయన చివరి రోజులలో ఆసుపత్రి లో లక్షల్లో కర్చు ఇంది, ఉన్న 16 మంది కూడా ఏమి చేయలేక నిస్సహాయత గా మిగిలిపోయారు. వారి ప్రాణం పోయింది. రాబోయే రోజులలో కొత్త టెక్నాలజీ ఉపయోగించి గాలిని చేతులతో పట్టుకొగలరేమో కానీ, ప్రాణాన్ని మాత్రం ఎవ్వరూ పట్టుకొలే రు, ఇది సత్యం, అటువంటి ప్రాణాన్ని పట్టుకుని దానినీ అనుభూతి చెంది దాని మీదనే ఆధిపత్యం సాధించి మృత్యువు నీ జయించి అమరత్వం సిద్ధింపచేసే అమృత విద బ్రహ్మ విద్య ఇది.

28) ఆధ్యాత్మిక మార్గము భౌతిక జీవనము రెండు మార్గాలు సమతుల్యం తెలియక , భౌతిక జీవితమే నిజమని, ఆధ్యాత్మిక జీవితము చివరి దశలో చేద్దాము లే అనుకోని, చాలా మంది ఇప్పుడున్న సమాజము లి ఉన్నారు, అలాంటి వారికి ఈ విద్య అదృష్టము కొద్దీ దొరికితే నేను చెప్పేది ఒక్కటే , ఆధ్యాత్మిక జీవితము భౌతిక జీవితము రెండు వేరు వేరు కానే కాదు, రెండు ఒకే సైకిల్ కి ఉండే రెండు చీరలు వంటివి, ఈ విద్య దొరకనంత వరకు సైకిల్ కి వెనుక టైర్ తో మాత్రమే మన జీవితం నడుస్తుంది. దాన్ని తొక్కలేక ఈడ్చలెక తోయాలేక నేటి సమాజము దారుణమైన పరిస్థితిలో ఉంది. ఎవరికైతే ఈ విద్య పరమ గురువులు ద్వారా అందచేయబడుతుందో, వారికి ముందున్న టైర్ కూడా ఫిక్స్ ఐపోతుంది ఇంక చెప్పాల్సిన అవసం లేదు మన జీవితము అందరికన్నా వేగంగా వెళ్ళిపోతుంది కేవలం మనం తొక్కడమే అంటే సాధన చేయడమే, వెనకాల టైర్ దానంతట అదే వేగంగా కదుల్తోంది అంటే భౌతిక జీవితము. అసలు కావాల్సింది ఆధ్యాత్మిక జీవితము అది వొదులుకుని వెనక టైర్ పట్టుకుంటే ఏమి వొస్తుంది. గమ్యము చేరాక రెండింటిని వొదిలి వేస్తాము. అప్పుడు ఇంక ఏమి ఉండదు. మౌనము తో నిండి ఉన్న బ్రహ్మానందం తప్ప.

29) ఆకలి తో ఉన్నవారికి అన్నము , దాహము తో ఉన్నవారికి దాహము , ఆధ్యాత్మిక మార్గము కోసం పరితపించే వారికి దారి చూపడం (గురువు గారి ఉపదేశము ద్వారా మాత్రమే) మన కర్తవ్యం. ఇవి ఎంతో పుణ్యము మన ఆధ్యాత్మిక ప్రగతికి మార్గము ఇంకా సులభమవుతుంది. ఇది నేను నా సాధన లో నేర్చుకున్న అనుభవము.

